జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 07-5-2025 పేజీలు : 7



4

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా
# ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు




# ప్రతీ రైతుకు యూనీ కోడ్

- కేంద్ర వ్యవసాయ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ
- కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం

4 లో..

**కరీంనగర్,మే 06**
కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు జారీ చేసిన తరహాలోనే ప్రతి రైతుకు "రైతు విశిష్ట సంఖ్య" ఫార్మర్ యూనీ కోడ్‌ను ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 5 నుంచి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్, తదితర వ్యవసాయాధారిత కేంద్ర పథకాల వర్తింపులో ఈ కార్డు కీలకపాత్ర వహించనున్నది. మే 5 నుంచి జూన్ 6 వరకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం అమలుకు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్ణీత షెడ్యూల్ మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల పేర్లను నమోదు చేసుకుంటారు.


## కేటీఆర్, రఘునందన్‌పై జగ్గారెడ్డి ఫైర్

**హైదరాబాద్, మే 06:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన తీవ్ర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత టి. జగ్గారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ నాలుక కొరకడంతో ఏమైతదని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్ల నాలుకలు చీరడం సాధ్యమా? అంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేటీఆర్ సినిమా స్క్రిప్ట్ చదివి డైలాగులు చెప్తాడంటూ ఎద్దేవా చేశారు. సత్తా లేనిదే సీఎం రేవంత్ సంవత్సరంలో రైతులకు రుణమాఫీ చేశారా? అని కేటీఆర్‌ను సూటిగా నిలదీశారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్
# ఖేల్ కతం..

- రాష్ట్ర ముఖ్యమంత్రిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పరువు తీశారు
- చేతగాని గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టారు.

3 లో..



### ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్‌పై

# అవగాహన కల్పించాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**

**యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన డి.ఆర్.డి.ఓ**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), మే 06:**
ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ద

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ, అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూ.డి.ఐ.డి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూ.డి.ఐ.డి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూ.డి.ఐ.డి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూ.డి.ఐ.డి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలని అన్నారు. యు డి ఐ డి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తానీలు వెంటనే భారత్‌ను వీడాలి

**అక్రమంగా ఉన్న దాయాదీలపై కార్డన్ సెర్చ్ నిర్వహించండి**

**రామగుండం ఎంఆర్ఓకు బిజెపి వినతి**

**గోదావరిఖని , మే 6 (ప్రజాజ్యోతి)**
భారత్ లో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని బిజెపి డిమాండ్ చేసింది.ఈ మేరకు ఆ పార్టీ మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమారపు లావణ్య మంగళవారం రామగుండం రెవెన్యూ ఇంచార్జి అధికారి శ్రీపద ఈశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం లావణ్య మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్ లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని,వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని డిమాండ్ చేసింది.పర్యాటక వీసా తో పాటు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు.భారత్ లో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిదని,రామగుండంలో ఎవరైనా పాకిస్థాన్



పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మున్సిపల్ కమిషనర్ మండల రెవెన్యూ అధికారి పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని,అనుమాన స్పదంగా ఉన్న ప్రతి ఇంటిని తనిఖీ చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మినర్సయ్య సీనియర్ నాయకులు మహావధి రమ్మన్న,మండల్ అధ్యక్షులు గోపగోని నవీన్,బైరం కుమార్,ఇదునూరి మల్లేష్,శ్రవణ్ రాజు పాల్గొన్నారు.

# పశుగ్రాసం అందజేత

**కొనరావుపేట: మే.6(ప్రజా జ్యోతి)**
కొనరావుపేట మండలం మర్దన పేట గ్రామానికి చెందిన ముంద్రాయి విజయ్ పదివేల విలువగల పశుగ్రాసం వేములవాడ రాజన్న ఆలయ కోడేలకు వేసవికాలంలో ఆహారం లేక ఇబ్బంది పడకుండా ఉండేలా పశుగ్రాసం అందించినట్లు తెలిపారు ఆ దేవుడు కోడేలు ఉండాలనే కోరికతో రాజన్న ఆశీస్సులు ప్రజలపై ఉండాలని తెలిపారు



### మండల తెలంగాణ ఉద్యమకారుల జెంట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడిగా కాసర్ల సాంబశివరావు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 6**



కాల్వ శ్రీరాంపూర్ మండల తెలంగాణ ఉద్యమకారుల జెంట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కాసర్ల సాంబశివరావు తో పాటు పలువురు నీ ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా పత్తి తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శిగా గరిగే అశోక్ జెంట్ సెక్రెటరీగా గొడుగు మల్లయ్య కోశాధికారిగా జీడి రవి లను నియమించినట్లుఆయనవివరించారు.

### వరి కొనుగోలు త్వరిత గతంగా పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా ఏడిఏ శ్రీనాథ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 6**



వరి కొనుగోలు త్వరితగతంగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా ఏడిఏ శ్రీనాథ్ హమాలి లకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో గల వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజున ఆయన పరిశీలించారు అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాజనవేన సదయ్య మాజీ ఎంపిటిసి మొగిలి సదానందం మాజీ సర్పంచులు మాదాసి సతీష్ పొన్నమనేని దేవేందర్ డైరెక్టర్లు ఎనగంటి రవి దాగేటి రామచంద్రం మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అంద జేత

**యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 6**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గోలి రితినాత్ రేణి కుంట్ల సాయి కృష్ణ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాలతో మంగళవారం రోజున అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దాగేటి రామచంద్రం బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

### హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**కోనరావుపేట:మే.6(ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం పార్టీ సంస్థాగత నిర్మాణం పై పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి చర్చించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 22న కరీంనగర్ లో జరిగే హిందూ ఏక్తా యాత్రకు హాజరుకావాలన్నారు.ప్రజలంతా బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.రానున్న స్తానిక ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం,సీనియర్ నాయకులు జింక వెంకటి,అంబోజీ లక్ష్మీనారాయణ తీగల జయశ్రీ వెలిశాల రవిందర్,తిరుపతి,బాపురెడ్డిసురేష్ ,మోహన్,పర్శరాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి ఇంటర్వ్యూలు







**కోనరావుపేట:మే.6(ప్రజా జ్యోతి)**
రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు నిరుద్యోగ యువత భారీగా తరలివచ్చారని ఎంపీడీవో గూడా శంకర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు అమలు చేశారని మండలంలోని 28 గ్రామాల నుండి సుమారు 18 వందల మంది దరఖాస్తులు చేసుకావడంతో మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో గీత ఏపీఎం రాకేష్ బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు. దీనితో యువతకు ఉపాధి కల్పన ఏర్పడి వారి కుటుంబాలు పోషించుకొనే సామర్థ్యం ఏర్పడుతుందని దరఖాస్తూ దారులు తెలిపారు. 10సంవత్సరాలు కేసీఆర్ పాలనలో యువతను,నిరుద్యోగులను మరిచిపోయాడని, కేవలం ఓటు బ్యాంక్ గానే చూశాడని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇచ్చిందని ఉద్యోగంరాని నిరుద్యోగులకు యువతకు ఉపాధి కల్పన ఉండాలని రాజీవ్ యువ వికాస్ ద్వారా లోన్ లు ఇవ్వడానికి శ్రీకారం చుట్టడం సంతోషకరమని యువత, నిరుద్యోగులు అంటు న్నారు. రాజీవ్ యువ వికాస్ కు పథకానికి యువత, నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వారికీ వివిధ చిరు వ్యాపారం, కుల వృత్తులు,వ్యవసాయ వృత్తుల పనులపై రూ.50వేల నుండి రూ.4లక్షల యూనిట్ ల వరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు.


## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల మే 06 ప్రజజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి సంబంధించిన 7,30,000/- ఏడు లక్షల ముప్పై వేళ రూపాయల విలువ గల 22 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కోరుట్ల మండలానికి సంబంధించిన 4,53,000/- నాలుగు లక్షల యాబై మూడువేళ రూపాయల విలువగల 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ధరిశెట్టి రాజేష్, ఫహీమ్, తోట నారాయణ, సజ్జు, అన్వర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఖేల్ కతం..

- రాష్ట ముఖ్యమంత్రిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట పరువు తీశారు
- చేతగాని గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టారు..
- తెలంగాణ రాష్టానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో చేసింది..
- ఏమి చేయలేదని ముఖ్యమంత్రి ఎలా అబద్ధమాడుతున్నారు..
- రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్..



**ఎల్లారెడ్డిపేట, మే, 6, (ప్రజాజ్యోతి).**
రాష్ట్రానికి ఎక్కడా అప్పు పుట్టడం లేదని, అణా పైసా ఎవరూ ఇవ్వడం లేదని, బ్యాంకులకు వెళితే తమను దొంగల్లాగా చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఎల్లారెడ్డిపేట ఇచ్చారు. మంగళవారం ఆయన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. ఢిల్లీకి వెళితే ప్రధాన మంత్రి తో పాటు కేంద్ర మంత్రులు అపాయింట్ మెంట్లు ఇవ్వలేదని ఇవ్వలేదనే ఆరోపమనలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. అదేవిధంగా అప్పు కోసం వెళితే తనను చెప్పులు ఎత్తుకెళ్లేవాడిలా చూస్తున్నారని అన్న సీఎం వ్యాఖ్యలపై.. బండి సంజయ్ అది కాంగ్రెస్ కల్చర్ కావొచ్చేమోనని సెటైర్లు వేశారు. ప్రజలకు, ఉద్యోగులకు ధైర్యం చెప్పాల్సింది పోయి రాష్ట్రం దివాళా తీసిందంటూ వారిలో అధైర్యం నింపుతారా అని ముఖ్యమంత్రి ని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో రాష్ట్రం పరువు పోయిందని కామెంట్ చేశారు. ఇలా కుటుంబ పెద్దే చేతులెత్తేస్తే పరిస్థితి ఏంటని అన్నారు. ప్రభుత్వం నడపలేమనే స్థితిలో ఉన్నామంటూ కాంగ్రెస్ చేతులెత్తేసిందని పేర్కొన్నారు. ప్రజలు తమను ఓట్లు వేసి గెలిపించారని.. ఏం చేస్తారో చేసుకోండి అంటూ గాలికి వదిలిసినట్లుగా పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంపై రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనే విషయం ఎన్నికలకు ముందే కాంగ్రెస్కు తెలుసని.. అప్పుల గురించి తెలిసే హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి ఇండైరెక్ట్‌గా చెప్పారని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. 'సంవిధాన్' చేతబట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని.. రాహుల్ సమాధానం చెప్పి తీరాల్సిందేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కథ 'ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్' అన్న తీరుగా మారిందిని.. సీఎం వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని అన్నారు. ఇక వృద్ధులకు రూ.4 వేల ఫించన్ ఇవ్వరని, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం ఉత్త మాటలేనని తేలిందని అన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇక రాదని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా ఇవ్వరనే విషయం తేల్చేశారని పేర్కొన్నారు. మోసాల కాంగ్రెస్ను ఇక వదిపెట్టబోమని బండి సంజయ్ అన్నారు.

# సమ్మె నోటీస్ ఇచ్చిన మున్సిపల్ కార్మికులు



**జమ్మికుంట, మే6( ప్రజాజ్యోతి):**
దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె పిలుపు లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులు మే20న సమ్మె చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి సమ్మె నోటీస్ అందజేశారు.. ఈ సందర్భంగా కార్మికు అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. అలా జరిగితే ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతమని అన్నారు... తెలంగాణ రాష్ట్రంలోను అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి.స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ.26,000/-లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 మే 20న జరిగే సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాము. అందుకని పారిశ్రామిక వివాదాల చట్టం-1947లోని సెక్షన్-22, సబ్ సెక్షన్ (1)ని అనుసరించి ఈ సమ్మె నోటీస్ జారీ చేస్తున్నామని తెలిపారు.. నాలుగు లేబర్ కోడ్ల అమలును రద్దు చేయాలి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి. బోనస్, ఇఎస్ఐ చట్టాలలో వేతన సీలింగ్ పరిమితిని పెంచాలి...తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ. 26,000/-లుగా నిర్ణయించాలి. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి, నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్సెపెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలి. కార్మికులు మరణిస్తే దహన (మట్టి) ఖర్చులు నిమిత్తం రూ.30,000/-లు ఇవ్వాలి. వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలి. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా రూ.16,600/-ల వేతనం చెల్లించాలి.. ఆదివారాలు, పండుగల సందర్భంగా అందరికీ వర్తించేలా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు**





**మల్లాపూర్ మే 06, (ప్రజాజ్యోతి):** రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.మల్లాపూర్ మండలంలోని సాతారం, గుండంపెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు.

సోమవారం రాత్రి ఈదురుగాలులు వర్షంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తప్ప,తాలు పేరుతో కోతలు విధించి రైతులకు నష్టం చేసిందని రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా దాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇట్టడి నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రఫీ,డైరెక్టర్ నూతిపెల్లి రాజాం, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి సభ్యులు రాజోజీ సదానంద చారి,గున్నాల శ్రీనివాస్,సిరిపురం రవి,హనుమంతు,బదే భూమయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్కపల్లి కిషన్ గౌడ్,పెరుమాడ్ల రాజేందర్ గౌడ్, తిరుపతి,గాజుల రాజారెడ్డి, రాఘువులు,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.





# ములుగు జడ్పీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**- రూ.25 వేలు లంచంతో చిక్కిన సూపరింటెండెంట్- భాగం పంచుకున్న మరో ఉద్యోగినిపై కేసు నమోదు**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా సూపరింటెండెంట్ సుధాకర్. పట్టుబడ్డాడు.తోటి ఉద్యోగి అనే విషయం మరిచి కనికరం లేకుండా లంచం డిమాండ్ చేశాడు.తనకు రావాల్సిన సెలవుల డబ్బుల కోసం బిల్లు చేయాలని అడిగితే తనకు రూ.60వేలు లంచం ఇవ్వాల్సిందేనని పట్టుబట్టగా బాధితుడు ఏసీబీకి పట్టించిన సంఘటన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మంగళవారం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సాంబయ్య మీడియాకు వెల్లడించారు. ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గాదెగోని సుధాకర్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నాడు.అదే కార్యాలయంలో వెంకటేష్ అనే ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.అయితే కొన్ని నెలలు మెడికల్ లీవ్ తీసుకున్న ఉద్యోగి తనకు రావాల్సిన మెడికల్ లీవుల జీతంకు సంబంధించి బిల్లులను సిద్ధం చేసి ఎస్టీఓ కార్యాలయానికి సమర్పించాలని సూపరింటెండెంట్ కు విజ్ఞప్తి చేయగా అందుకు సూపరింటెండెంట్ తోటి ఉద్యోగి వెంకటేష్ ను రూ.60వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.దీనికి గాను మొదట సూపరింటెండెంట్ కు రూ.20వేలు,మరో ఉద్యోగిని సౌమ్యకు అదనంగా రూ. 5వేలు ఇవ్వాలని మెలిక పెట్టాడు.మిగిలిన రూ.40 వేలు బిల్లు సాంక్షన్ అయ్యాక ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.అయితే న్యాయంగా తనకు రావాల్సిన డబ్బులకు సంబందించి బిల్లు చేయమని అడిగితే లంచం డిమాండ్ చేయడం పట్ల విసిగిపోయిన ఉద్యోగి వెంకటేష్ వరంగల్ రేంజ్ ఏసిబీ అధికారులను సంప్రదించగా మంగళవారం ములుగు జడ్పీ కార్యాలయంలో రూ.25 వేల లంచం తీసుకుంటుండగా సూపరింటెండెంట్ జి. సుధాకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.సుధాకర్ తోపాటు ఉద్యోగిని సౌమ్యను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రత్యేకంగా కెమికల్స్ తో పరీక్షలు నిర్వహించి లంచం తీసుకోవడాన్ని ధ్రువీకరించుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని,వారి నుండి రూ.25వేలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బుధవారం వారిని ఏసిబి కోర్టులో హాజరుపరుచనున్నట్లు డీఎస్పీ సాంబయ్య తెలిపారుతోటి ఉద్యోగి పట్ల నిజాయితీగా పని చేయాల్సిన ఉద్యోగులు సాటి ఉద్యోగి వద్దనే లంచం తీసుకోవడంతో వారిని అరెస్ట్ చేశామన్నారు.వారిపై విచారణ కొనసాగుతుందని అన్నారు.ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులకు పూర్తి సమాచారం ఇవ్వాలని, అందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1064కు గానీ,లేదా 94404 46106 నెంబరులో సంప్రదించాలని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## నాగమయ్య దేవాలయ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల

**ధర్మపురి,మే06,(ప్రజాజ్యోతి)** ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, అనంతరం పట్టణంలో నాగమయ్య దేవాలయ పునఃప్రారంభోత్సవం,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.గతంలో ఈ ఆలయ పునరుద్ధరణ కోసం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ 15 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు.

# ప్రతీ రైతుకు యూనీ కోడ్ కార్డు

**- కేంద్ర వ్యవసాయ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ**

**- కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం**

**కరీంనగర్,మే 06**



కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు జారీ చేసిన తరహాలోనే ప్రతి రైతుకు “రైతు విశిష్ట సంఖ్య” ఫార్మర్ యూనీ కోడ్‌ను ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 5 నుంచి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్, తదితర వ్యవసాయాధారిత కేంద్ర పథకాల వర్తింపులో ఈ కార్డు కీలకపాత్ర వహించనున్నది. మే 5 నుంచి జూన్ 6 వరకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం అమలుకు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్ణీత షెడ్యూల్ మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల పేర్లను నమోదు చేసుకుంటారు. ఏఈవోలు గ్రామానికి వచ్చినప్పుడు గాని, మీసేవ ద్వారాగాని వెబ్‌సైట్‌లో లాగిన్ అయి రైతు తన ఆధార్ నంబర్‌ను పట్టాదారు పాస్‌పుస్తకం లేదా 1బిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భూమి ఉన్న ప్రతి రైతు తన భూముల వివరాలను ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో పొందుపర్చుకుని తన యాజమాన్య వివరాలను ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేస్తే కేంద్ర ప్రభుత్వం దాని ఆధారంగా రైతు విశిష్ట సంఖ్య(ఫార్మర్ ఐడీ)ని ఇస్తుంది. 11 నెంబర్లతో కూడిన ఈ రైతు గుర్తింపు కార్డు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఉపయోగపడుతుంది.

**రైతు భరోసా, రుణమాఫీతో సంబంధం లేదు**

రాష్ట్ర రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని దీనిని జారీ చేస్తారు. ఏ రకమైన యాజమాన్య హక్కును కొత్తగా కల్పించరు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రైతు భరోసా, రుణమాఫీ తదితర పథకాలకు ఈ రైతు రిజిస్ట్రీ కార్యక్రమానికి ఏరకమైన సంబంధం లేదు.

**ఇలా నమోదు చేసుకోవాలి**

మీసేవ కేంద్రాలకు వెళ్లి వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత రైతు తన ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆధార్‌కు లింకు చేసిన మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేసిన తర్వాత రైతు మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. మరోసారి ఓటీపీ వచ్చిన తర్వాత మాత్రమే రైతు వివరాలు ఆన్‌లైన్‌లో డిస్‌ప్లే అవుతాయి. ఆ సర్వే నెంబర్లను సెలక్ట్‌చేసి సబ్మిట్ చేస్తే మరోసారి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఎంటర్ చేసిన తర్వాత రైతుకు 11 సంఖ్యల ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ జనరేట్ అవుతుంది. ఈ నంబర్ రైతు మొబైల్‌కు వస్తుంది. దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తవుతుంది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ కోరింది.